క్లుప్తంగా

శ్వాసకోశ పునర్జీవన విధానంపై అవగాహన



చుండూరు(వేమూరు) గుండెపోటుతో ఉన్న చోటనే పడిపోయి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి పోలె కోటేశ్వరరావు తెలిపారు. చుండూరు మండలంలోని చిన్నగాదెవలర్రు గ్రామంలో శ్వాసకోశ పునర్జీవ చర్య విధానంపై శుక్ర వారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉరుకులు పరుగుల ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రజలు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీబీ, సి.హెచ్.భూలక్ష్మి, కీర్తి, జె.శ్రీకాంత్, మధు రవాణి, భారతి పాల్గొన్నారు.

వైద్య సేవలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలి



కొల్లూరు: ప్రభుత్వ వైద్యశాలల్లో జూనియర్ వైద్యులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో రోగులకు అవసరమైన వైద్య సేవలు అందజేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ సీపీఎం నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం కొల్లూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లుకు సీపీఎం నాయకులు వి. వెంకట్రా మయ్య, బొనిగల సుబ్బారావు పీహెచ్‌సీల్లో వైద్యుల సమ్మె కారణంగా పడుతున్న ఇబ్బందులు వివరించారు. జూనియర్ డాక్టర్లు సమ్మె కారణంగా సీజనల్ వ్యాధులు, ఇతర రోగాలతో ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే వారికి వైద్య సేవలు అందకపోవడం బాధాకరమన్నా రు. వివిధ రోగాలతో ప్రవేటు వైద్యశాలలు, ఆర్ఎంపీల వద్దకు వెళితే అధిక మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి జూనియర్ వైద్యులు సమ్మె విరమించే వరకు పీహెచ్‌సీలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి వైద్యసేవలను పునరుద్ధరించాలని కోరారు.

యువకుడు ఆత్మహత్య

తెనాలిరూరల్: తెనాలి మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన యువకుడు మహబూబ్ ఖాన్ (20) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ ప్రకాశం రోడ్డులోని ఓ జిమ్‌లో ట్రైనర్‌గా పనిచేస్తున్న అతను తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రేమ వ్యవహారమే మహబూబ్ ఖాన్ ఆత్మహత్యకు కారణంగా తెలుస్తోంది. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారయత్నం!

తాడికొండ: మతిస్థిమితం లేని యువతిపై గుర్తు తెలియని యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన తాడికొండలో జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం తాడికొండలోని పుల్లయ్య కొట్టు సందులో మతిస్థిమితం లేని ఓ యువతి ఆరుబయట నిద్రిస్తుండగా గుర్తుతెలియని యువకుడు అర్ధరాత్రి యువతి గొంతు నొక్కి అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. యువతి తీవ్రంగా ప్రతిఘటించడంతో ముఖంపై గట్టిగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. తప్పించుకొన్న బాలిక ఇంటి ఎదురుగా ఉన్న గేటు కొట్టడంతో స్థానికులు అప్రమత్తమై గాలించగా ఎవరూ కనిపించలేదు. పోలీసులకు సమాచారం అందగా సీసీ ఫుటేజీ పరిశీలించినా ఆచూకీ లభించలేదు. పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో స్థానికులే ఖాళీ స్థలంలో పాక నిర్మించి ఆసరాగా ఉంటున్నారు. బాలిక తల్లి ఊరికి వెళ్లడం, అన్న వేరే చోట నిద్రించడం గమనించిన దుండగుడు ఈ అఘాయిత్యానికి పాల్పడేందుకు యత్నించాడు.

తప్పు.. తప్పు!



మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పట్టణ సీఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. ప్రత్యేక తనిఖీలలో వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లు, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపేవారికి స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనాలు నడపటంలో అనుభవం లేకుండా మైనర్లు వాహనాలు నడపటంతో ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి లైసెన్స్‌లు మంజూరు చేయటం జరుగుతుందని, అప్పుడే మోటారు వాహనాలు నడిపేందుకు అర్హులని సూచించారు. -రేపల్లె



కూటమి ప్రభుత్వం సాక్షి ఎడిటర్, పత్రికా విలేకరులపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ వేమూరులో విలేకరుల యూనియన్ నాయకుడు పి.బుల్లియ్య ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో ప్రతాప్, రాంబాబు, కృష్ణా రెడ్డి, తలతోటి సందీప్, తలతోటి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. - వేమూరు



సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి, ఇతర పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ జి.నాంచారయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు చింతల సురేష్, ప్రజాసంఘాల నాయకులు రామకృష్ణ, కొండలరెడ్డి, పాగోలు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. -నగరం

నష్టపోయిన రైతుల జాబితా విడుదల

రేపల్లె: గత నెలలలో కురిసిన వర్షాలతో కామరాజు గడ్డ, చోడాయపాలెం, విశ్వేశ్వరం, పిరాట్లంక గ్రామాల నష్టపోయిన రైతుల వివరాలను ఆయా సచివాలయాలు, రైతుసేవా కేంద్రాల ఆవరణంలో ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అవ్వారు మహేష్‌బాబు శుక్రవారం తెలిపారు. వీఆర్వో, వీఏఏ, పంచాయతీ సెక్రటరీ, విలేజ్ సర్వేయర్‌లతో కూడిన బృందం ఆయా గ్రామాలలో పంట నష్టం అంచనాలను తయారు చేసిందన్నారు. సచివాలయాలు, రైతు సేవా కేంద్రాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జాబితాలను పరిశీలనకై ఉంచటం జరిగిందని, రైతులు వివరాలను పరిశీలన చేసి ఏమైనా అభ్యంతరాలు ఉంటే మూడు రోజుల్లో తెలియజేయాలని కోరారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కూటమి కుట్ర

- వేమూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు
- పెరవలిపాలెంలో కోటి సంతకాలపై రచ్చబండ కార్యక్రమం



పెరవలి పాలెం రచ్చబండ కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు

పెరవలిపాలెం(వేమూరు) మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నియోజక వర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. వేమూరు మండలంలోని పెరవలి పాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రవేటికరణ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు కట్ట బెట్టేందుకు ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రైవేటీకరణ వ్యతిరేకించేందుకు కోటి సంతకాలు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కోటి సంతకాల కోసం ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతి పొందడం జరిగిందన్నారు. కొన్ని మెడికల్ కళాశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. కొన్ని కళాశాలలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, కొన్ని మెడికల్ కళాశాలలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలకు నిధులు కేటాయించి పూర్తి చేయకుండా ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేసేందుకు పూర్తిగా కుట్ర చేస్తుందన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగా కొనసాగేంచే వరకు వైఎస్సార్ సీపీ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి బాల సుందర రావు, పరిశీలకులు కిరణ్, లంక శ్రీనివాసరావు, కంచె నాంచారయ్య, బండారు సాంబశివరావు, తోట నాంచారయ్య, చిలకా కిరణ్, ఎలిచర్ల రాకేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో రచ్చబండ కార్యక్రమం

కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ

భట్టిప్రోలు: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు రచ్చబండను చేపట్టినట్లు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. అశోక్‌బాబు వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలోని గ్రామాలలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దంటూ ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామా లలో 500 మందితో సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో భట్టిప్రోలు మండలంలోని పలు గ్రామాలలో వైఎస్సార్ సీపీ నాయకులు, పరిశీలకుల ఆధ్వర్యంలో రచ్చబండ నిర్వహించారు.

ఈ సందర్భంగా చింతమోటు, పెదపులివర్రు, ఐలవరం గ్రామాలలో అశోక్‌బాబు ముందస్తు సమాచారం తెలియ పరచకుండానే రచ్చబండ కార్యక్రమాలను పరిశీలించి గ్రామస్తులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ గూర్చి పాల్గొన్న కార్యకర్తలు ప్రజలను ఇంటింటికీ తెలియ చేసి సంతకాలు సేకరించి విజయవంతం కార్యక్రమం నిర్వహించారు. పెదలంక గ్రామంలో వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిలుమూరి రామమోహన్‌రావు, పరిశీలకులు భట్టిప్రోలు మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ నబీ, రాచూరు గ్రామంలో పరిశీలకులు మోర్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గాదె శివరామ కృష్ణారెడ్డి (బాబు), సర్పంచ్ జయవరపు రాధాకృష్ణమూర్తి, గొరిగపూడి గ్రామంలో పరిశీలకులు వేల్చూరి బాలసుబ్రహ్మణ్యం(చిన్నారి), ఐలవరంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల తులసీ రంగ య్య, వెల్లటూరులో జరిగిన కార్యక్రమంలో భాగంగా అధ్యక్షులు గుడిపల్లి మునయ్య అధ్యక్షతన పరిశీలకులు కొతరపు పద్మావతి, పెదపులివర్రులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, పరిశీలకులు బొల్లెద్దు ప్రతాప్ కుమార్, పరిశీలకులు వర కుమార్, చింతమోటులో పరిశీలకులు పేటేటి కిరణ్ గ్రామ కన్వీనర్ జంపని రవి, పార్టీ నాయకులు శొంటి శ్రీనివాసరావు, రాము, జయకృష్ణ, సాయి, రావుల భాస్కరరావు, రావుల బుజ్జి, యలవర్తి సురేష్, ప్రవీణ్, సునీల్, కనపర్తి నాగేశ్వర రావు, సమ్మెట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



ఐలవరం రచ్చబండలో పాల్గొన్న వరికూటి అశోక్‌బాబు



పెదలంకలో రచ్చబండలో మాట్లాడుతున్న డాక్టర్ చిలుమూరి

జంపనిలో...

జంపని(వేమూరు): కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూపై ఉందని మండల పార్టీ కన్వీనర్ దాది సుబ్బారావు తెలిపారు. వేమూరు మండలంలోని జంపని గ్రామంలో రచ్చబండ కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు చిలుమూరు రామోహన రావు, గ్రామ కన్వీనర్ షేక్ బుజ్జి అధ్వర్యంలో నిర్వహించారు. దాది సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు, కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం జరిగిందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు కోటి సంతకాలు చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంపని పురుషోత్తం, గాజుల చిన భాను, లంక శ్రీనివాసరావు, పఠాన్ అలీఖాన్, తాడి శెట్టి నరసింహారావు,షేక్ మౌలాలి, వెంకట బోట్సు, జి.అశోక్, జంగం బాలయ్య, అలపర్తి రవి, చుండూరు వెంకయ్య, తిరుమలరావు, తాడిశెట్టి సాంబయ్య, తాడిబోయిన అంకమ్మరావు పాల్గొన్నారు.



జంపని రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న దాది సుబ్బారావు

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



బాల్య వివాహాలు గురించి వివరిస్తున్న వైద్యులు జరీనా పర్వీన్

వేమూరు: బాలికల గర్భిణులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పర్యవేక్షిస్తుందని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జరీనా పర్వీన్ అన్నారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ అధ్వర్యంలో కన్వర్జెన్స్ వర్క్ షాప్ విత్‌పై శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయస్సులో ఆడ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు. వారి సమస్యలను పరిష్కారం చేయాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిన్న వయస్సులో ప్రెగ్నిన్సీ రావడం వలన తల్లి బిడ్డ ఎదుర్కొనే సమస్యలు చాలా ఉన్నాయని ఆమె చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల్లో చాలావరకు సేఫ్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసుకున్నా ఇబ్బందులకు గురియ్యేది ఆడపిల్ల అని చెప్పారు. ప్రభుత్వంనుంచి వస్తున్న టువంటి అంగన్‌వాడీ సంతులిత ఆహారం గర్భిణులు, బాలింతలు తీసుకుని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్, తహసీల్దారు సుశీల, చైల్డ్ డెవలమెంట్ ప్రాజెక్ట్ అధికారి శ్రీ లక్ష్మిదేవి, హెల్త్ సూపర్ వైజర్ పున్నారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పెదపులివర్రులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు: మండల పరిధిలోని పెదపులివర్రు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 3వ శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్‌డీఎస్ఎస్ అభివృద్ధి పనులు జరుగుతుండటంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె డెప్యూటీ ఈఈ ఓస్‌డీ డి. శ్యామ్ సుధాకరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

భట్టిప్రోలు: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలానికి చెందిన 10 మంది అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో పది మందికి రూ. 6,65,758 చెక్కులను ఎమ్మెల్యే ఆనంద బాబు బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు గొట్టిపాటి పూర్ణకుమారి, ఊసా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జడ్జీలతో విచారణ చేయించాలి



వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్లూరు: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్. గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వేమూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లూరు రెవెన్యూ కార్యాలయం వద్ద దాడిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా డీటీ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా చేయాలన్నారు. ఈ సంఘటనపై స్వతంత్ర దర్యాప్తు చేయాలని, సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్యవాదులుగా గుర్తింపబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలన్నారు. భవిష్యత్తులో ఇలాలంటి సంఘటనలు పునరావృతం అవకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. తమ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కటికల కళాకరరావు, బేతపూడి భాస్కరరావు, కిషోర్‌బాబు, యాజలి గోపి, మహేష్, అనపర్తి నాగ రాజు, కూచిపూడి మోషే, ఎం.పూర్ణ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

డాక్టర్ మాధురి



రేపల్లె: ప్రతి ఒక్కరిలోనూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మాధురి సూచించారు. గుండె వ్యాధులపై పట్టణంలోని మున్సిపల్ హైస్కూలులో విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మానవుని జీవిత మనుగడలో మార్పులు, ఒత్తిడిలు, అనారోగ్య సమస్యలతో పలువురు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. గుండె సమస్యలతో ఎవరైనా స్పృహ కోల్పోతే సీపీఆర్ చేయాలన్నారు. శ్వాస అందించటం, ఛాతిని చేతితో నెమరటం వంటి చర్యలు చేస్తే ఆక్సిజన్ వెళ్లి సమస్య కొంత వరకు తగ్గుతుందన్నారు. వెంటనే వైద్యశాలకు తరలించి వైద్యుడి పూర్తిచికిత్సలు చేయించాలన్నారు. గుండె పోటు వచ్చిన తొలి గంటలో స్టెమీ వ్యాక్సిన్ అందించటంతో బాధితుడిని రక్షించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ దామెర్ల శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



చర్చలు జరుపుతున్న సీపీఎం, ఐద్వా నాయకులతో పాటు బాధితులు

రేపల్లె: రసీదులు ఇవ్వకుండా పేదల వద్ద డబ్బులు వసూలు చేసిన, నిబంధనలకు విరుద్ధంగా అధిక వడ్డీలు కట్టించుకున్న లోన్ రికవరీ అధికారులు, ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సి.హెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు. పేదల వద్ద నుంచి అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారంటూ దీనిపై చర్యలు తీసుకోవాలని గత కొన్ని రోజులుగా సీపీఎం, ఐద్వా, రుణ గ్రస్తులు నిర్వహిస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఐఐఎఫ్ఎల్ మైక్రోఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు శుక్ర వారం ఆందోళనకారులతో చర్చలు నిర్వహించారు. రుణాలు పొందిన వారితో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవటంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇప్పటికే రుణాలు పొందిన వారి నుంచి అధిక వడ్డీలు కట్టించుకున్నారని, వడ్డీలు మినహాయించాలని కోరారు. దీంతో సంస్థ ప్రతినిధులు సాధ్యమైన మేరకు వడ్డీ మినహాయింపునిస్తామని, ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అప్పటి వరకు వడ్డీలు, ఈఎంఐలు కట్టమని ఒత్తిడి చేయటం జరగదన్నారు. ఐద్వా నాయకులు షకీరా, నాంచారమ్మలు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఒత్తిడి చేసి అధిక వడ్డీలు కట్టాలని భయభ్రాంతులకు గురి చేయాలనుకున్న మైక్రో ఫైనాన్స్, ఇతర వడ్డీ వ్యాపారులపై పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఐఐఎఫ్ఎల్ యాజమాన్యం వడ్డీ రద్దు పట్ల సానుకూలంగా స్పందించాలని, ప్రభుత్వం సైతం జోక్యం చేసుకుని అధిక వడ్డీలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యురాలు ధనమ్మ, బాధితులు కూచిపూడి బసవమ్మ, కొక్కిలిగడ్డ దుర్గప్రసాద్, కర్రా మోషే, కంచర్ల సింధుదేవి, బి.రమేష్, చిప్పల కష్ణంరాజు, షాబీర్యానిసా, గురవమ్మ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయవద్దు

చుండూరు(వేమూరు) కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు చేయించడం జరుగుతుందని చుండూరు మండల వైఎస్సార్ సీపీ పరిశీలనకు గోపాలం రాము అన్నారు. మండల పరిధిలోని చినపరిమి గ్రామంలో కోటి సంతకాలపై రచ్చబండ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మా పాముల రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. గోపాలం రాము మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం ద్వారా కోటి సంతకాలు సేకరణ చేపట్టాలని ఆదేశించారన్నారు. పార్టీ అధికార ప్రతి నిధి, నియోజక వర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అధ్వర్యంలో చుండూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబరు నెల 2 వ తేదీ నాటికి కోటి సంతకాలు రచ్చబండ కార్యక్రమం పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిశీలకు నరేంద్ర రెడ్డి, తమ్మా బసివి రెడ్డి, ఆవుతు సాయిబాబా రెడ్డి, పి.రాజేష్, పి.అశోక్‌కుమార్, పులివర్తి వంశీ, సాగర్, మహేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాడ్జ్ బాల్ రాష్ట్ర జట్టు ఎంపిక



ట్రోఫీ అందజేస్తున్న సభ్యులు, పాఠశాల ప్రతినిధులు

కొల్లూరు : డాడ్జ్ బాల్ రాష్ట్ర జట్టును ఎంపిక చేసినట్లు డాడ్జ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్, శ్రీరామ సైనిక్ పాఠశాల ప్రెసిడెంట్ కొలసాని తులశీ విష్ణుప్రసాద్ శుక్రవారం తెలిపారు. మండలంలోని శ్రీరామ సైనిక్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీలలో రాష్ట్రంలోని 10 జిల్లాల జట్లు పోటీపడినట్లు వెల్లడించారు. 10వ బాలుర సబ్‌జూనియర్ కేటగిరిలో నిర్వహించిన పోటీలలో బాపట్ల జిల్లా జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోగా, కృష్ణా జిల్లా జట్టు రెండోవ స్థానం, గుంటూరు, ప్రకాశం జిల్లా జట్లు సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచాయన్నారు. జిల్లా డాడ్జ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఉప్పు గణేష్, శ్రీరామ సైనిక్ స్కూల్ ప్రెసిడెంట్, డాడ్జ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ కొలసాని తులశీ విష్ణు ప్రసాద్, సైనిక్ స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొలసాని శ్రీకాంత్‌లు విజేతల జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం రాష్ట్ర డాడ్జ్ బాల్ జట్టును ఎంపిక చేశారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 14 నుంచి 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని పటాన్ జిల్లా సరస్వతి బ్లాక్ చారుప్ గ్రామంలో జరగనున్న పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన జట్టుకు హెడ్ కోచ్‌లుగా షేక్ ఎండీ అలీ, ఎం. సుబ్బారావులు నియమితులయ్యారు. రాష్ట్ర జట్టుకు ఎంపికై న క్రీడాకారులను డాడ్జ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ కొలసాని తులశీ విష్ణుప్రసాద్, సీఈఓ ఎస్. వెంకటేశ్వరరావు, డాడ్జ్ బాల్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేశారు. వీరిలో ఎం. మణికంఠ, మహిమ రాజు, కె. ధీరజ్, కె. లిఖిత్, జి. విహాన్‌లు బాపట్ల జిల్లాకు చెందిన వారు కాగా, గుంటూరు జిల్లాకు చెందిన జె. వరుణ్ సందేశ్, బి. ఓత్ నియల్, ఎన్. నంద నాయక్, కృష్ణా జిల్లాకు చెందిన డి. సత్య హర్షిత్, ఎం. విటల్ ప్రసాద్, పల్నాడు జిల్లాకు చెందిన ఎల్. యుగంధర్, వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన కె. మాఖిల్ షోయబ్, అనకాపల్లి జిల్లాకు చెందిన యు. జస్వంత్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన డి. జస్వంత్, ప్రకాశం జిల్లాకు చెందిన ఎం. వెంకట మోక్షజ్ఞలు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

తెనాలిరూరల్: రోడ్డు వెంబడి నిలబడి ఉన్న మహిళ మెడలోని గొలుసును గుర్తు తెలియని దుండగుడు అపహరించుకెళ్లాడు. పట్టణ రామలింగేశ్వరేట తోట వారి వీధి–1లో ఓ కుటుంబం దుకాణాన్ని నిర్వహిస్తోంది. దుకాణ నిర్వా హకురాలైన మహిళ గురువారం రాత్రి దుకాణం ఎదుట నిలబడి ఉండగా బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని యువకుడు ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించుకెళ్లాడు. 112 కి ఫోన్ చేసిన బాధితురాలి కుటుంబం సమాచారం ఇవ్వడంతో వన్‌టౌన్ ఎస్ఐ విజయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాగు వివరాలు ఈ-పంటలో నమోదు చేసుకోవాలి



నిజాంపట్నం: రైతులు తమ సాగుభూమిలో పండిస్తున్న సాగు వివరాలను ఈనెల 25వ తేదీలోపు తమ వ్యవసాయ అధికారులకు తెలియజేసి ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. మండలంలోని ముత్తుపల్లి, పల్లపట్ల గ్రామాలలో జరుగుతున్న సూపర్ చెక్ ఈ పంట నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడారు. రైతులు తమ పేరు, సర్వేనంబరు, ఇమేజ్‌లు ఈ పంట నమోదులో చేయించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, యంత్రీకరణ రాయితీలు, ధాన్యం అమ్ముకోవాలన్న ఈ పంటలో నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ యేమినేడి శివకుమారి, వీఏఏలు జ్ఞానరాజు, నాగమణి, నాగరాజు రైతులు, తదితరులు పాల్గొన్నారు.